# గుప్పెట్లో మొగుడు

ఎ.వెంకటరమణ

"వంద రూపాయలు తక్కువైనా యేం?" జీతం లెక్కపెడుతూ ప్రశ్నించాడు రమేష్!

ఫ్లాస్క్‌లోని కాఫీని కప్పులోకి వంచుకొని తాగుతూ తాపీగా అంది. "ఈ నెల నుండి నెలకు వంద రూపాయలు నా ఖర్చు కింద తీసుకుందామనుకొంటున్నాను"!

"ఏం! ఎందుకు?

ఎందుకేమిటి! నాకేం ఖర్చులుండవా! ఆఫీసులో తలనొప్పి వస్తే కనీసం కాఫీ తాగుదామన్నా వుండవు డబ్బులు! నెలల తరబడి చెమటోడ్చి సంపాదించేది నేను! తెచ్చి ఒక్కపైసా కూడా మిగుల్చుకోకుండా మీ చేతిలో ధారపొయ్యడం!

"బస్సు ఛార్జీలకని ఇస్తున్నాగా"

"బోడి పాతిక రూపాయలేం సరిపోతాయి! బస్సుకే సరిపోతుంది! పై ఖర్చులేమీ వుండవా! అయినా ఇదేంటి! ఒక్క వంద రూపాయలకు ఇంత యాగీ చేస్తున్నారు?

"సరూ! నేను చెప్పిన మాటిను! నెలకు వంద రూపాయలు ఖర్చు చేస్తే ఎలా".

"వినను! అసలు ఎందుకినాలి అంటా! నేను సంపాదించిన డబ్బులు! నేను ఖర్చు పెట్టుకుంటాను! నెలసారా ఒక్క సినిమా చూడ్డానికి లేదు! ఎంత ఇస్తున్నట్టు?! రెండు వేల జీతం తెస్తూ, మీరు ఇచ్చే పాతిక రూపాయలతో నా కనీస కోర్కెలు తీరేదెట్లా!" అంటూ ఆవేశంతో రెచ్చిపోయింది!

"హు! ఊహు!! ఇవ్వాళ వంద అంటావ్! రేపు రెండొందలంటావ్! ఆ తర్వాత ఏకంగా జీతం మొత్తం కావాలంటావ్! నేను చెప్పినట్లు వినాల్సిందే! ఏది ఏమైనా పాతిక రూపాయల కంటే ఒక్కపైసా కూడా ఎక్కువివ్వను! అయినా ఆడదానికి! నీకేం ఖర్చులుంటాయ్!"

"ఆహాహ! ఏం చెప్పొచ్చారండీ! మీకైతే ఖర్చులు! కాఫీలు, టీలు, సిగరెట్లు, ఫ్రెండ్సు, సినిమాలు అంటూ నెలకు నాలుగు వందల తగలేస్తున్నా నేను నోరు మూసుకోవాలి! అదేమని అడిగితే 'మగవాళ్ల ఖర్చులు' అంటారు! ఆడవాళ్ళకేమీ ఖర్చులుండవా! మీకొక రూలు, మాకొక రూలునా!

'ఛీ!' నోర్మూయ్!

'అదే మాట నేను తిరిగి చెప్పటం క్షణం పట్టదు! అప్పుడేమవుతుంది మీ మర్యాద?"

"మాటలు నేర్చిన కుక్క ఇస్కో అంటె ఇస్కో అన్నదట".

"హోల్డ్ యువర్ టంగ్! జాగ్రత్తగా మాట్లాడండి!"

"షటప్! నువ్వెవరే నాకు చెప్పేది!"

"ఆ?!... ఏమే? ఏమే అంటే ఇక్కడ పడేవాళ్ళెవరూ లేరు".

"అంత కష్టమైన దానివి ఇప్పుడే వెళ్ళు! ఇక్కడేం నీ కోసరం కలవరించట్లేదు".

"అవును! అవును! పెళ్ళికి ముందు ప్రేమ ప్రేమ అంటూ కలవరింతలు! ఇప్పుడేమో వెక్కిరింతలు!" అంటూ జీరున ముక్కు చీదింది!

"కానీండి! కానీండి! ఇప్పుడే వెళ్లిపోతున్నాను" అంటూ సూట్‌కేసులో నాలుగు జతల బట్టలు సర్దుకొని వెళ్ళిపోయింది!

ఆటో వాడికి డబ్బులిచ్చి సూట్‌కేసుతో వస్తున్న కూతుర్ని చూసి "అమ్మాయ్! కులాసానా! అల్లుడుగారేరీ" అని అడగబోయి తమాయించుకొన్నాడు. ఆ తండ్రి ధనుంజయరావు! పెళ్ళయిన ఆర్నెల్లకే ఇలా వచ్చేస్తే ఎలా అనుకొని, మళ్ళీ అమ్మాయి మనసు కుదుటపడ్డాక అడగొచ్చు ననుకొన్నాడు!

* * * *

ఆ జంటను 'హనీమూన్' అంటూ బయల్దేరదీశాడు ధనుంజయరావు!

ఫస్ట్‌క్లాస్ కూపే రిజర్వేషన్ చేయించాడు! బెంగుళూర్ ప్రయాణం! రమేష్ పేపరు చదువుతున్నాడు! సరోజ ఎదురుగా కూర్చొని రైలు వెంబడి పరిగెత్తే చెట్లు, పొలాలు, టెలిఫోన్ తీగల్ని చూస్తూ వుంది! ఒకరికొకరు ఎదుటివారిని మాట్లాడించాలని వుంది! కానీ ఎవరికి వారే పట్టుదలతో బిగిసిపోయారు! ఛీ! కొట్టిన వాళ్ళు మళ్ళీ మాట్లాడితే ఎలా అని!!

రాత్రి ఎనిమిది గంటలయ్యింది! చదివిన పేపర్ను విసుగ్గా గిరాటేశాడు రమేష్! వళ్ళు విరుచుకొన్నాడు! అటూ ఇటూ చూసాడు! భర్త పొట్టను ఓర చూపుతో చూస్తోంది సరోజ! కోచ్ అటెండర్ వచ్చి స్పెషల్ మీల్స్ పెట్టి వెళ్ళిపోయాడు! హాపీ! హనీమూన్ అనే గోల్డ్ కవరింగ్ అక్షరాలు మీల్స్ ప్లేటుపై లైటు కాంతికి మెరుస్తున్నాయి!

మౌనంగా ఎవరి ప్లేటు వాళ్ళు తీసుకొని తినసాగారు!



ఉన్నట్టుండి మెల్లిగా కాలి వేళ్ళతో గీరాడు సరోజ కాలిని! కాళ్ళు వెనక్కి లాగింది! ఆ వూపులో తింటున్నదల్లా ప్లేటుతో సహా ముందుకు వాలింది!

హా! అంటూ పడబోయిన సరోజను పట్టుకొని తన చేత్తో స్వీట్ నోట్లో వుంచాడు.

నోటినిండా వున్న స్వీటుతో 'ఫ్టే' అంటూ ముందుకి వాలింది! కసుక్కున కొరికాడు స్వీటుతోబాటు కింది పెదవి!

సిగ్గుతో తలవంచుకొని ప్లేట్ ఖాళీ చేసింది! వాష్‌బేసిన్ దగ్గరకెళ్ళి చేయి కడుక్కొని వచ్చేసరికి అంతా శుభ్రంగా వుంది! ప్లేట్లు అన్నీ తీసేశారు! తీరిగ్గా విల్స్ సిగరెట్ తీసి వెలిగించి డెబొనైర్ చూస్తూ పడుకొన్నాడు రమేష్!

లైటు ఆరిపోయింది! ఒక్క నిమిషం! నీలంరంగు డిమ్‌లైటు వెలగడంతో కళ్ళు మూసుకున్న రమేష్ ముక్కు పుటాలకు ఫ్రెంచ్ పెర్‌ఫ్యూమ్ తగిలింది! కళ్ళు తెరిచి చూస్తే, గులాబి రంగు సీత్రూ నైటీలో ఒక ముగ్ధ కనబడింది! ఎవరా అని తెల్లబోయి, చూస్తే తన బెటర్ హాఫ్! సీత్రూ నైటీలోంచి కనపడుతున్న ఆమె అందాలు చూస్తూ దగ్గరికి తీసుకోబోయి, అంతలో జరిగిన సంఘటన గుర్తు కొచ్చి మళ్ళీ బిగుసుకుపోయాడు!

ఒకరికొకరు చూపులు! చేతలు ఇద్దరికి భేషజం!

హఠాత్తుగా పెద్ద జర్క్ ఇచ్చింది ట్రైన్! అంతసేపు నిలబడి తన అందాలతో కవ్విస్తున్న సరోజ బాలన్స్ తట్టుకోలేక రమేష్ మీదపడింది! 'సారీ! సరూ నే చేసింది తప్పే'నంటున్న రమేష్ నోటిని తన పెదవులతో మూసింది! ఆత్రుతగా ఆమె గుండెల్లో తలదాచుకొన్నాడు! పశ్చాత్తాపం ప్రకటించాడు! కొద్ది సేపటికి అణగారిన ఉత్సాహం పెల్లుబికింది! ముద్దులు కురిపించాడు! కళ్ళపై, నాసికపై, పెదవులపై మెడవంపులో, హిమాలయ పర్వత సానువులకి నునుపులకి మృదువుగా ముద్దాడి, ఉత్తుంగ తరంగమై హిందూ మహాసముద్రంలో లీనమయి, వలచి, వలపించుకొని అలసిసొలసి పోయారు!

* * * *

బెంగుళూర్ చేరారు! ఇండియాలోకెల్లా సుందరమైన బెంగుళూర్! సంవత్సరం పొడవునా వాతావరణం ఆహ్లాదంగా వుంటుంది!

అశోకా హోటల్‌లో దిగారు! సిటీ అంతా తిరిగారు! సాయంకాలమయ్యే టప్పటికి ఇంగ్లీషు సినిమాకెళ్ళారు! రాత్రి స్పెషల్ మీల్స్ రూమ్‌లోకి తెప్పించుకొన్నారు! భోంచేసి, రూమ్ కిటికీలోంచి నగర దృశ్యాలను చూస్తూ సిగరెట్ కాలుస్తున్నాడు! ఇంతలో ఇంటిమేట్ పరిమళం వ్యాపించటంతో తిరిగి చూసిన రమేష్ మతిపోయింది! శుభ్రంగా కడిగిన ముత్యంలా వున్న తన భార్యను చూస్తే అతనికి మతిపోయింది! బొడ్డు కిందకు కట్టిన తెల్లచీరతో కనిపించీ కనిపించని అందాలతో, సోయగాలతో మత్తెక్కించింది! దగ్గరకు తీసుకోబోయాడు! బాత్‌రూమ్ చూపించింది! స్నానం చేసి వచ్చిన రమేష్ నుండి ఉడుకులాం వాసన వస్తోంది! ఛాతీపైన పెరిగిన (గుబురుగా) నల్ల వెంట్రుకలు చూస్తే ముద్దొస్తున్నాయి! ఆరడుగుల విగ్రహం! మంచి ఎక్సర్‌సైజు చేసిన బాడీ!

చటుక్కున బొడ్డును ముంచించాడు! మెలి తిరిగిపోయింది ఆ చేష్టకు ఆ రాత్రి శృంగార సముద్రంలో జలకాలాడారు.

తెల్లవారితే మైసూర్ ప్రయాణం! మహారాజా పాలెస్, చాముండీగుడి, యూనివర్సిటీ తిరిగారు! సాయంకాలానికి బృందావన్ గార్డెన్స్ చేరారు! తను రాధై అతన్ని, కృష్ణున్ని చేసింది! మరపించింది! మురిపించింది! బోటు షికారులో కవ్వించింది! ఆ రాత్రి ఎవలేవి అనుభూతుల్ని పంచుకున్నారు!

మూడో రోజుకి ఊటీ చేరారు ఆ దంపతులు. చెట్టాపెట్టాలేసుక్కొని కలియ తిరిగారు! ఇక జీవితంలో ఎన్నటికీ తగూలాడగూడదని ప్రమాణాలు చేసుకొన్నారు. ఒకరి కోసం, ఒకరు బతకాలని నిశ్చయించుకొన్నారు! ఆ రాత్రి ఆమె సాక్షాత్తు రతీదేవైంది! అతడ్ని మన్మథుడ్ని చేసింది! ఎన్నో భంగిమలు! ఎన్నెన్నో సరిగంగ స్నానాలు! అందుకొన్నారు! ఆస్వాదించారు! ఒక్క క్షణం కూడా వేస్టు చేయకుండా స్వీట్ నథింగ్స్ చెప్పుకొన్నారు!

ఉదయాన్నే తిరుగు ప్రయాణం! కిలాకిలా నవ్వుతూ దిగిన ఆ జంటను చూసి 'హమ్మయ్య' అని సంతోషించారు ఆ మామగారు! నాలుగు రోజులుండి రెస్టు తీసుకొని 'వెళ్ళొస్తాం' అంటూ తన కాళ్ళకు నమస్కారం చేసి వెడుతున్న ఆ జంటను ఆశీర్వదిస్తూ ''అప్పుడప్పుడు రొటీన్ లైఫ్ నుంచి, ఎస్కేప్ అవ్వండి! థ్రిల్ ఉంటుంది! సెలవు రోజుల్లో సరదాగా కలిసి తిరిగి రండి! రిలాక్స్ కండి! ఇద్దరూ ఉద్యోగస్తులే! జీవితం సరదాగా అనుభవించండి! గానీ...'' అంటూ సరోజ ముఖం చూసాడు.

'ఇక అటువంటిదేమీ రానివ్వనులే నాన్నా' అని మౌనంగా కళ్ళతో సైగజేసి, భర్త వెంట గువ్వలా వడివి వెళ్ళిపోయింది!

*